''దొంగ..దొంగ'' గట్టిగా అరిచింది జయలక్ష్మి.

''ఎక్కడే ఎక్కడే'' రాస్తున్న కాగితాలు ఎగిరిపోకుండా ఓ గుండురాయి బరువుపెట్టి జారిపోతున్న లుంగీని గట్టిగా పట్టుకొని వచ్చాడు సుందర్రావు.

''అదుగోండి పారిపోతున్నాడు గోడ దూకి..వెధవ తుమ్మ మొద్దులా ఎలా వున్నాడో..హు..అందుకే యింత దూరంలో ఇల్లు వద్దండీ..నాలుగు డబ్బు లెక్కువయినా సిటీలోనే ఓ చిన్న స్థలం కొనుక్కొని కట్టుకుందామంటే ప్రకృతి వాతావరణం అంటూ పైత్యం కబుర్లు చెప్పి ఈ అరణ్యంలో కట్టారో పర్ణశాల. ఇప్పుడు చూడండి ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని బ్రతకాల్సొస్తుంది. మీకేం మీరు కొండల్ని బండల్ని చూసుకుంటూ, చెట్టుల్ని పిట్టల్ని తల్చుకుంటూ కాగితాలు ఖరాబు చేసి కాలం గడిపేస్తారు. కాని నామాటేమిటి? ఒక్కదాన్ని ఉన్నప్పుడు ఊసుపోక బితుకుబితుకుమంటూ భయం భయంగా ఏ మూల నుంచి ఎవడూడి పడతాడోనని హడలి ఛస్తున్నాను.''

# రవ్వల నక్లెస్

## -తొత్తడి గణపతిరావు

''అదుగోండి పారిపోతున్నాడు గోడ దూకి..వెధవ తుమ్మ మొద్దులా ఎలా వున్నాడో..హు..అందుకే యింత దూరంలో ఇల్లు వద్దండీ..నాలుగు డబ్బు లెక్కువయినా సిటీలోనే ఓ చిన్న స్థలం కొనుక్కొని కట్టుకుందామంటే ప్రకృతి వాతావరణం అంటూ పైత్యం కబుర్లు చెప్పి ఈ అరణ్యంలో కట్టారో పర్ణశాల. ఇప్పుడు చూడండి ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని బ్రతకాల్సొస్తుంది. మీకేం మీరు కొండల్ని బండల్ని చూసుకుంటూ, చెట్టుల్ని పిట్టల్ని తల్చుకుంటూ కాగితాలు ఖరాబు చేసి కాలం గడిపేస్తారు. కాని నామాటేమిటి? ఒక్కదాన్ని ఉన్నప్పుడు ఊసుపోక బితుకుబితుకుమంటూ భయం భయంగా ఏ మూల నుంచి ఎవడూడి పడతాడోనని హడలి ఛస్తున్నాను.''

''మొత్తానికి రచయిత పెళ్ళాన్ననిపించుకొన్నావోయ్. పేజీ కథతో పోయేదానికి ఓ నవల టైపులో లాగించావు. పోనీ ఆ పెరటి వైపు లైటు వెయ్యి''

''ఇంకెందుకు వాడు వెళ్ళి పొయ్యాడు. నా కళ్ళారా చూసాను. నేను బాత్‌రూమ్ కెళ్దామని లేచానా అలికిడి విని భయపడి పారిపొయ్యాడు.''

''సర్లే లైటు వెయ్యవోయ్''

''అబ్బ యింక లైటెందుకండీ..'' విసుక్కుంటూనే లైటు వేసింది జయలక్ష్మి.

జారిపోతున్న లుంగీని గట్టిగా బిగించి పెరటి తలుపు తీసుకొని బైటకొచ్చాడు సుందర్రావు.

''జాగ్రత్తండోయ్..దొంగ వెధవ ఏమూలనైనా నక్కాడేమో!''

సుందర్రావు..పెరట్లో మొక్కల మధ్య తచ్చాడుతుంటే కోపం విసుగు కలగలపుతూ అంది జయలక్ష్మి.

''ఏమిటండీ కొంపదీసి పెరట్లో ఏమన్నాపాతిపెట్టారా నిధులు''

''మన కూరగాయి పాదులు..పూల మొక్కలు తొక్కుకొంటూ పోయాడేమోనని చూస్తున్నానోయ్.. అసలు పాల కూర విత్తనాలు ఈ మధ్యనే మొలకెత్తడం మొదలుపెట్టాయ్.''

''హు. ఎవరి వెర్రి వారి కానందమని దొంగోడు యింట్లో దోచుకుపోవడానికి వచ్చాడని నేను హడలి ఛస్తుంటే మీరు పూలమొక్కలు తొక్కేశాడని..పిచ్చి ఆకులు నలిగిపోయాయని చూస్తున్నారా...ఖర్మ..ఖర్మండీ బాబూ. ఏమండీ''

''ఏమిటోయ్''

''ఇంతవరకు రాస్తూనే వున్నారా..పడుకోండి పదకొండయింది.''

''కావలిస్తే నేనా ప్రక్క గదిలోకి వెళ్ళి రాసుకుంటాను నువ్వు పడుకో''

''హమ్మో..నాకు భయం బాబు! ఆదొంగాడ్ని చూసింది మొదలు గుండెలు కొట్టుకుంటున్నాయ్. నేనొక్కదాన్ని ఈ గదిలో పడుకోలేను. ఇవాళ్టికి వచ్చి పడుకోండి బాబూ! రేపు రాసుకోవచ్చు. రండి మీకు మంచి విషయం చెబుతాను!''

''సరే చెప్పుగాని ఆ రవ్వల గాజుల విషయం మాత్రం ఒద్దు. దానికింకా మూడు నెలల టైముంది.''

''చాల్లెండి ఉన్న నగలకే హడలి ఛస్తుంటే యింకా రవ్వల గాజుల మాటెత్తుతానా? కొత్తనగలు చెయ్యించమంటానా..అసలు విషయం ఏమిటంటే..''

''ఏమిటి?''

''ఆ కామేశ్వరరావుగారు యిల్లు అమ్మేస్తున్నారట పైగా నష్టానికి''

''శుభం..అదృష్టవంతుడు''

''ఇదేం చోద్యమండి నష్టానికి యిల్లమ్ముతున్నారంటే శుభం అంటారు. అదృష్టవంతుడంటారు.''

''నష్టానికి అమ్ముతున్నాడు కనుకనే అదృష్టవంతుడన్నాను. అదే లాభానికి అమ్ముకొన్నాడంటే యిన్నాళ్ళు కష్టపడి కట్టుకున్న యిల్లు అనుభవించకుండా అమ్మేస్తున్నాడంటే కక్కుర్తి మనిషి, దురదృష్టవంతుడనే అని వుందును. చూడు జయా నష్టానికైనా సిద్ధపడి అమ్మాడంటే పాపం ఏదో యిబ్బంది అనుభవించే వుంటాడు కదా! ఇక యిల్లు అమ్మడమొక్కడే ఆ సమస్యకు పరిష్కారం అనుకున్నాడు అమ్ముతున్నాడు. అంటే సమస్య పరిష్కారమవుతుంది. అదృష్టం కాకమరేమిటి?''

''అబ్బ యిన్ని వంకర్లుగా ఆలోచించే మీరు రచయితలెలా అయ్యారో నాకర్థం కావడం లేదు.''

''పిచ్చి పెళ్ళామా రచయిత కుండాల్సిన లక్షణమే అది''

''ఏది వంకరగా ఆలోచించడమా?'' నవ్వుతూ అంది జయలక్ష్మి.

''సరే దాని మాట అలావుంచండి. ఆ రాయుడిగారి యిల్లు అమ్మేస్తున్నారట. అష్టకష్టాలు పడి యిల్లు కట్టు కోవడమేమిటి? మళ్ళీ ఈ అమ్ముకోవడమేమిటండీ''

''దీనికంతటికీ కారణం..మన గవర్నమెంటు''

ఆశ్చర్యంగా చూస్తూ ''కొంపదీసి పెరట్లోకి వెళ్ళినప్పుడు ఏ పిచ్చితీగలైనా తొక్కారా పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారు. రాయుడుగారు యిల్లమ్మడుతున్నారంటే గవర్నమెంటు కారణమంటారేమిటండీ.''

''కొంత వరకు మనమూనూ''

''ఏమిటి మనమా?''

''అబ్బ...మనమంటే మనం కాదోయ్. అప్పుదొరుకుతుందంటే అమెరికాను కొనెయ్యడానికి సిద్ధపడే వ్యక్తి ఉద్యోగస్థుడు. అప్పిచ్చి ఉద్యోగస్థులికి గృహవసతి కల్పిద్దామని గవర్నమెంటు ఆలోచన. అప్పిస్తున్నారు



★★★

''ఒరేయ్..సూరిగా ఇయ్యాల యీ యిల్లు సూద్దాంరా..పూల మొక్కల్తో బలే తమాసాగా..కలకలలాడిపోతంది'' అన్నాడు అప్పిగాడు గేటు నుంచి లోపలికి తొంగి చూస్తూ.

''ఏంటీ ఆకరికి పువ్వులు ఆగాలంటున్నాడు. యింట్లో వున్నాటికే హడిలి సత్తున్నాను అందాయమ్మ. అంటే యీడూ కొద్దిగా సంపాదించే కనే.''

''నాకు నమ్మకం లేదు. యీడు సినిమా కవే అయితే సూడు ఆ బోర్డులో పేరు ఎప్పుడూ ఏసినిమా లోనూ అచ్చురాలేత్తారు కదా అందులో యీ పేరు లేదు.''

గట్టిగా నవ్వాడు అప్పిగాడు. శబ్దం రాకుండా జా గ్రత్త పడుతూ'' అందుకే నీకు లోకనేనం లేదన్నాను. దానికీ పెద్దకతుంది. ఇలా టోల్లకి సాన్సుయిత్తే నెత్తెక్కి కూసుం టారని యీల్లు రాసిన పాట నాలు గేలుకో అయిదేలు కో కొనే సి అవి ఆల్ల పేర్న ఎయ్యించు కుంటా రట సిని మా వోల్లు''

''అంటే ఆల్లు మనలాంటి దొంగ ల్లేనన్న మాట.

''''శ.. కొట్టేనం టే మొకం పచ్చడ యిపోద్ది. ఆల్లకీ మ నకీ పోలికేంట్రా. రాతిరంతా కట్ట బడి, రిసుకు తీసు కుని బుర్రపెట్టి పనిసేత్తాం. తేరగా పంపా దిత్తారు ఆల్లు. ఆల్లతో పోలసకు పరువుపోద్దీ. 'కరకట్టే'

కదా అని తాహతుడు మించిన పరుగులు పెట్టి ఇంద్రభవనాల్ని మరిపించే యిల్లు కట్టాలనుకోవ డం...తర్వాత యిల్లు గడిచే మార్గం తెలియక టెన్షన్ పడటం...అప్పులు..

బాధలు..యిల్లు అమ్మడాలు. నువ్వు మొదట పోరు పెట్టినట్టు రవ్వగాజులు, రంగు దీపాలు అంటూ షోకులకు పోతే...మనమూ రాయుడిగారి లైన్లోనే వుండేవాళ్ళం.''

''హు..చెప్పక చెప్పక మీతోనే చెప్పాలి విషయాలు..ఒక్కదానికి తిన్నగా మాట్లాడరు. చుట్టు త్రిప్పి నామీదికే విసుర్లు..సర్లెండి పడుకోండి. మీకేం మగమహారాజులు..ఎనిమిది గంటలకు లేపినా అడిగేవారు లేరు. ముసుగుతన్నింది జయలక్ష్మి.

లైటార్పి ప్రక్కన చేరాడు సుందర్రావు.

దొంగలాడమంటావేటి? ప్రేస్టేజి పడగొట్టకు''

''ఓస్ అలాగని నీకెవుడు సెప్పినాడోస్. కవిగారి యిల్లు కదా అని కాసింత కయిత్తం టైపులో సెప్పాను పువ్వులు మనకేల లోని కెల్దాం పద''

''లోన కెళ్ళినా బయట కెళ్ళినా కవిగాడింట్లో ఏముంతదిరా..కాగితాలు, సిరాబుడ్డూ తప్ప..అంతగా అయితే..రెండు మూడు శాలువా గుడ్డలు దొరుకు తాయి.''

''సూడొరే..నీకు లోకనేనం తక్కువ. కయిత్తాన్ని అంత తేలిగ్గా తీసి పారేకు..సినిమాకో బూతుపాట రాత్తేసాలు పది పదేను ఏలు యిత్తారంట''

''అది నిజమే కాని..ఈడంత గొప్ప కవంటావా?''

''కాదో..అవునో ఎలా సెప్పగలం..కాని యిందాక తలుపు సాటునుండి ఆల్లమాటలిన్నాను. ఆయమ్మ రవ్వల గాజులంటుంది. ఈయినేమో నాలుగు నెలలు

★★★

''ఎవరూ..ఎవరది..ఎవరా చీకట్లో''

''అబ్బా నేనే లేవే''

''ఏం చేస్తున్నారండీ ఆ చీకట్లో అబ్బ ఏ దొంగోడోనని హడలి చచ్చాను.''

''ఏం లేదోయ్..లైటు వేస్తే నీ నిద్ర చెడుతుం దేమోనని..నువ్వింకా పడుకోలా..అయినా నీకు రాను రాను అశ్రద్ధ ఎక్కువయిపోతుందోయ్. ఆ రవ్వల నక్లెసు తీసి బీరువాలో పెట్టమని చెప్పానా? ఆ టేబులు మీదే పడేశావు''

''చాల్లెండి అర్ధరాత్రి అరుపులొకటి. ఏ దొంగాడయి నావింటే సరాసరి యింట్లోకి జొరబడతాడు''

''ఇప్పుడేమంటావురా..సూరిగా. నే సెప్పాగా? కవిగారికి జాగర్త ఎక్కువే.''

''సరే.. యిప్పుడేటి సేద్దాం''

''ఏటి సెయ్యిడమేటి.. ఆ పొగుద్రు ఈ కిటికీలోంచి సల్లు..ఒక్క అయిదు నిమిసాలకి ఆల్లకి మైకం కమ్మేత్తది. తలుపు తీసుకొని ఆ రవ్వల నక్కిలీసు కొట్టేసామంటే. నెలరోజులు తిరిగి సూడక్కర్లేదు.''

సూరిగాడు డబ్బాలోంచి ఏదో పొడరు లాంటిది తీసి కిటికీలోంచి మెల్లగా చల్లాడు. ఘాటువాసన గుప్పుమంది. ఓ అయిదు నిమిషాలాగి వెనక తలుపుగడియ తప్పించి మెల్లిగా యిద్దరూ యింట్లో దూరారు.

''ఒరేయ్ అప్పిగా నీ మాటిని అనవుసరంగా ఓ రాతిరి ఏష్టయిపోయింది. ఇంక ఎతికి సుకం లేదు. ఆ సెంబుబూతపేలా ఎత్తుకుపోదాం పద. రవ్వల నక్కిలీసు లేదు. సెవిదుద్దులు కూడా కనిపించడం లేదు. ఈఁడి దగ్గర నక్కిలీసుకొచ్చింది.

''ఆగొస్తే. నక్కిలీసు ఎక్కడో దాసారు కయిగారు. అంత తక్కువ అంచనా ఎయ్యికు.''

''ఏటో నాకు నమ్మకం లేదు.''

''సూడు ఆల్లికి తెలివొత్తదేమో!''

''అప్పుడేరాదు. దేనికయినా మంచిదని కాస్త పొగద్రు ఎక్కువే జల్లాను.''

''సరే యిప్పుడీలకి తెలివి తెప్పించాల''

''ఎందుకు బుద్ధిగడ్డితిని మీ యింటికొచ్చాం దొంగతనానికి యికనెప్పుడూ రామని సెప్పడానికా!''

''సాల్లే. పరాసికాలు. నక్కిలీసు మాత్తరం ఎక్కడో దాసాడనే నా అనుమానం. యింట్లో యిద్దరే వున్నారు. యీళ్లు మననేటి సెయ్యినేరు. నోట్లో గుడ్డలు కుక్కి యీల్లసేతే నక్కిలీసు గురించి తెలుసుకుంటేసరి.''

''ఈ అవిడియా బాగుంది'' సూరిగాడు నీళ్ళు తెచ్చి యిద్దరి ముఖాల మీద చల్లి, యింకేదో వాసన చూపించాడు ముక్కుల దగ్గర. యిద్దరికీ తెలివి వచ్చింది. లేచారు. మనిషి ఒకర్ని పట్టుకుని నోట్లో గుడ్డలు కుక్కేసారు అరవకుండా.

''సూడండి. మేమసలే కరుకోటం ముండా కొడుకులం. ఆ నక్కిలీసు ఎక్కడుం దో సెప్పితే సరే సరి. లేకపోతే పేనాలు తీసేత్తాం సెప్పండి'' అన్నాడు సూరిగాడు.

''సెప్పండి'' దగ్గరికొచ్చి కత్తి చూపించాడు.

''సెప్పండి'' కళ్ళు పెద్దవి చేసి అడిగాడు.

సమాధానం లేదు. కసిక్కున నవ్వాడు అప్పిగాడు. ఏమిటన్నట్టు చూసాడు సూరిగా డు. ''ఆల్లినోట్లో గుడ్డలు కుక్కి పెట్టి సెప్పండి అంటే ఆల్లేటి




సెబుతార్రా..గుడ్డలు తీసెయ్యి.''

''అరిస్తే''

''ఏం ఫర్వాలేదు. మనల్ని చూడగానే యీల్లి పేనాలు కడకెల్లిపోయాయ్ యింకేటి అరుత్తారు. అరిత్తే పొడిసేత్తాను'' సూరిగాడు నోటిలో కుక్కిన గుడ్డలు తీసేసాడు.

''సెప్పండి.'' కత్తి కళ్ళముందు తిప్పుతూ అడిగాడు అప్పిగాడు.

''చూడండి. మీకు కావల్సింది రవ్వలనక్లెసేనా?''

''కవిగారు బుద్ధిమంతుడ్రా!'' మెచ్చుకున్నాడు అప్పిగాడు.

''అలాగే మాకన్నవాళ్ళు పెట్టిన అరతులం గొలుసూ యిచ్చెయ్యండి. అదీ ఆ రవ్వల నక్లెసు క్రిందే వుంది కదా!'' రవ్వల నక్లెసు అన్న పదం పట్టి పట్టీ అంటూ అంది

జయలక్ష్మి.''అహో..

మొగుడూ..పెల్లాలంటే..

భార్యాభర్తల్లా యిలాగుండాలి. రండి..రం డి..మాకూ టైమయిపోతంది. ఒక్కదగ్గిరే యింత సేపయితే బిగినెస్ దెబ్బతినేత్తాది.'' తొందరచేసాడు అప్పిగాడు.

''యిచ్చెయ్యండి.'' ఉరిమి చూస్తూ అంది జయలక్ష్మి

మెల్లిగా కదిలి బీరువా వైపు నడిచాడు సుందర్రావు.

''ఆ బీరువా మేము ఎతికేశాము. అందులో ఏటీ లేదు. ఏ సాలెయ్యిక ఎక్కడ దాసావో బయటికి తియ్యి.''

''లేకపోవడమేంవిటయ్యా. పెట్టింది నేనే కదా! ఇదుగో యిక్కడే వుంది.'' అంటూ ఓ కాగితాల కట్ట బయటకు తీసాడు సుందర్రావు.

''ఏటి రవ్వల నక్కిలీసని కాగితాల కట్ట సూపిత్తున్నావు. గొలుసని సిరాబుడ్డీ సూపిత్తావా?''

''కరెక్టుగా చెప్పావునాయినా..గొలుసు కరిగి సిరా అయినమాట నిజమే'' విసురు గా అంది జయలక్ష్మి మూతితిప్పుతూ.

''ఏట్రా అప్పిగా యీల్లు మాట్లాడేది మన బాసే''

''మన బాసే కాని అరదం కావట్లేదు''

''అర్థం నేను చెబుతాను నాయినా..ఆవిడ కన్నవారు పెట్టిన అరతులం గొలుసు నా కాగితాలకు సిరాబుడ్లకు ఖర్చు పెట్టేసానని ఆవిడకో కోపం''

''పోనీ కరుసుపెట్టేత్తేను. రవ్వల నక్కిలీసు సెయ్యించావుగా అది బయటికి తియ్యి.''

''తీసి చేత్తోనే పట్టుకున్నాను కదా నాయినా.. యిదుగో''

''ఏమిటీ..యిదా..యీ కాయితాల కట్టా!''

''సెవిలో పువ్వెడుతున్నావా?''

''లేదు నాయనా. ఇదే 'రవ్వల నెక్లెసు' నేను ఉగాది పోటీకి పంపబోతున్న ఉత్తమ నవల. నవలకి బహుమతి ఎంతో తెలుసా? పాతికవేలు. ఈ పాతికవేలతో తప్పకుండా రవ్వల నక్లెసు కొంటాను. సందర్భోచితంగా నవలకు కూడా రవ్వలనక్లెసనే పేరు పెట్టాను. అతికినట్టుసరిపోయింది.''

''అందుకని ఉగాది పోయాక రండి నాయనా. ఈయన నవలకు ప్రైజు వస్తే యీయన రవ్వల నక్లెసు చెయ్యిస్తే అప్పుడు మీరు పట్టుకుపోవచ్చు.'' అంది జయలక్ష్మి మూతి మూడు వంకర్లు తిప్పుతూ.

ఢామ్మని పడిపొయ్యారు యిద్దరు దొంగలు. స్పృహతప్పి ఏ మత్తుమందు అవసరం లేకుండానే.

★



## ము..ము..ముద్దు

హాలీవుడ్ స్టైయిలో మన సినిమాల్ని రూపొందించాలని తాపత్రయ పడుతున్న మనవాళ్ళు, ముద్దుల్ని సైతం తెరపై ప్రవేశపెడుతున్నారు. 'హలో..ఐలవ్‌యూ' చిత్రంలో గాఢమైన ఈ చుంబన దృశ్యం యువతరం గుండెల్లో డైనమైట్స్ పేల్చబోతుంది. అందులోనూ లవ్ సబ్జెక్ట్‌మీద నిర్మించే చిత్రం ఇందులో ఇద్దరు హీరోయిన్స్ యమసెక్సీగా పోటీపడి ఎక్స్‌పోజ్ చేశారు. యువతరాన్ని సరదా కొల్పే ఈ చిత్రం దసరా పండుగనాడు విడుదల కానున్నది.

-మానస